బీఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, నవంబర్ 8: దశాబ్దాల తరబడి ఎదురుచూసిన మా తండాలో మా రాజ్యం బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌తోనే సాధ్యపడిందని బీఎస్పీ పార్టీ తిరుమలయపాలెం మండల అధ్యక్షుడు హలావత్ బీక్యానాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో బీక్యా నాయక్‌తోపాటు తిరుమలయపాలెం మండలం సోలీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధక్షుడు హలావత్ మల్సూర్, ఎర్రనాగుల సౌమ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కందాళ గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. వీరితో పాటు తిరుమలయపాలెం మండలం అజ్మీరాతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బీక్యా నాయక్ మాట్లాడుతూ.. గిరిజన తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. పాలేరులో ఎమ్మెల్యే కందాళ ప్రజలకు చేసిన సేవలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కందాళ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.

బీక్యానాయక్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

సంకీర్తన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌లోకి యూత్ కాంగ్రెస్ నాయకుడు సంకీర్తన్‌రెడ్డి

యూత్ కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సంకీర్తన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంకీర్తన్‌రెడ్డితో పాటు మరో ముప్పై కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే గులాబీ జెండా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

స్వేచ్ఛాయుత ఓటింగ్‌కు కృషి చేయాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మామిళ్లగూడెం, నవంబర్ 8: ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, న్యాయబద్ధ ఓటింగ్‌కు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం బాధ్యులకు ఓటర్ హెల్ప్‌లైన్, సి విజిల్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రం బాధ్యులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటర్ హెల్ప్‌లైన్, సి విజిల్ యాప్‌పై అవగాహన పొందాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురికాకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు వేసేలా చైతన్యం తేవాలన్నారు. ఎన్నికల అక్రమాలకు, ఎన్నికల నియమావళి ఉల్లంఘనల సంబంధ ఫిర్యాదులు సి విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు. ఎన్నికల ప్రచార సందర్భంగా తక్షణ హామీలు ఇవ్వడం, ప్రచార సమయం దాటినా తర్వాత ప్రచారం తదితర ఫిర్యాదులన్నీ సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటర్ హెల్ప్ లైన్, సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేయడం, వాటిని వాడడంపై జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు మదన్‌గోపాల్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాలేరు ప్రచారంలో కందాళ కుటుంబం

ప్రచారంలో ఎమ్మెల్యే కందాళ కుమార్తెలు దీపిక, దీప్తి

కూసుమంచి, నవంబర్ 8: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కందాళ కుటుంబ సభ్యులు ఎన్నికల మ్యానిఫెస్టోతోపాటు ఎమ్మెల్యే సొంతంగా చేసిన పనులను ప్రజల్లోకి తీసుకొని పోతున్నారు. నాలుగు మండలాల్లో మండల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రచారాలు సాగిస్తున్నారు. ఎమ్మెల్యే కందాళ సతీమణి విజయమ్మ, కుమార్తెలు దీపిక, దీప్తి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే తిరిగే మండలాల్లో కాకుండా మిగిలిన మండలాల్లో ప్రచారం చేస్తున్నారు. ఇలా ప్రతి రోజూ నాలుగు మండలాల్లో కుటుంబ సభ్యులు కూడా ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నారు. తిరుమలాయపాలెంలో చిన్న కూతురు దీప్తి, కూసుమంచిలో పెద్దకూతురు దీపిక, ఖమ్మం రూరల్‌లో ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ, కూతురు దీప్తి ప్రచారాలు సాగిస్తున్నారు. వీరితోపాటు నాలుగు మండలాల్లోని ప్రజాప్రతినిధులు, మరికంటి ధనలక్ష్మి, ఇంటూరి బేబీ, బెల్లం ఉమ, వజ్జా రమ్య, కంచర్ల పద్మారెడ్డి, సంబూరి శాంతతోపాటు మరి కొంతమంది మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు.

ఖమ్మం రూరల్‌లో కందాళ సతీమణి విజయమ్మ

13 నుంచి కార్తీక మాస కార్యక్రమాలు

కూసుమంచి, నవంబర్ 8: కూసుమంచిలోని కాకతీయుల నాటి శివాలయంలో కార్తిక మాసం సందర్భంగా ఈ నెల 13 నుంచి వచ్చే నెల 12 వరకు కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా 13న సాయంత్రం ఆకాశదీపంతో ప్రారంభం కానున్న కార్యక్రమాలు 17న నాగుల చవితి, 20న కార్తీక సోమవారం అభిషేకాలు, 23న ఏకాదశి అభిషేకాలు, 25న శనీశ్వరునికి తైలాభిషేకం, 26న జ్వాలాతోరణం, 27న కార్తీక పౌర్ణమి తెల్లవారుజాము 4.30 గంటల నుంచి 12.30 గంటల వరకు ప్రత్యేక అభిషేకాలు, 4న సోమవారం అభిషేకాలు, 8న బహుళ ఏకాదశి, 10 ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, 11న మాస శివరాత్రి, 12న కార్తీక మాసం చివరి రోజున పోలీ స్వర్గం కార్యక్రమాలు జరుగుతాయని చైర్మన్ వీరస్వామి, ఈవో కాముని శ్రీకాంత్, పూజారి దేవులపల్లి శేషగిరిశర్మ కోరారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

మామిళ్లగూడెం, నవంబర్ 8: ఎన్నికల స్క్వాడ్ బృందంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గుండెపోటుతో మృతిచెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. ఖమ్మం మూడో పట్టణ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో 1995 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన బందెల ప్రసాద్ (50) స్క్వాడ్ బృందంలో విధులు నిర్వహిస్తున్నాడు. సాయంత్రం 4:30 గంటల సమయంలో గుండెపోటు రావడంతో స్క్వాడ్ బృందంలో ఉన్న అధికారులు వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ప్రసాద్ స్వగ్రామం భద్రాచలం పట్టణంలోని భూపతిరావు కాలనీ, మృతునికి ఇద్దరు కుమారులు, భార్య సునీత ఉన్నారు. దహన సంస్కారాల నిమిత్తం భౌతిక ఖాయాన్ని స్వగ్రామం భద్రాచలం తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తిరుమలాయపాలెంలో పోలీసుల కవాతు

కొక్కిరేణి, పిండిప్రోలులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

తిరుమలాయపాలెం, నవంబర్ 8: మండలంలోని కొక్కిరేణి, పిండిప్రోలు, తెట్టెలపాడులో బుధవారం రాత్రి పోలీస్‌లు కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. కూసుమంచి సర్కిల్ సీఐ.జితందర్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాసరావు, రమేష్, మొత్తం 50 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ.జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ప్రశాంతతకు ఆటంకం కల్పించి ఘర్షణకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో అంగన్‌వాడీ టీచర్ మృతి

తిరుమలాయపాలెం/ఖమ్మం రూరల్, నవంబర్ 8: రోడ్డు ప్రమాదంలో అంగన్‌వాడీ టీచర్ మృతిచెందిన ఘటన ఖమ్మం రూరల్ మండలంలోని బైపాస్ రోడ్డులో జరిగింది. ఖమ్మం రూరల్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురానికి చెందిన అంగన్‌వాడీటీచర్ దేవరశెట్టి రమ (42) కేస్యాతండాలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తుంది. ఆమె కుమార్తె రుషిత ఖమ్మంలోని ఓ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతోంది. కుమార్తెకు ఆరోగ్యం బాగాలేదని పాఠశాల నుంచి కబురు రాగా భార్యభర్తలు రమ, రాంబాబు బైక్‌పై ఖమ్మం బయలుదేరారు. ఏదులాపురం పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో రమ అక్కడికక్కడే మృతిచెందింది. భర్త రాంబాబు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతదేహాన్ని సీడీపీవో బాలత్రిపుర సుందరి, అంగన్‌వాడీ టీచర్లు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళి అర్పించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇంట్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లవు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616